# దేశమంటే...

-ఆర్.రాఘవరెడ్డి

"మువ్వన్నెల జెండా అంటే కేవలం మూడురంగుల గుడ్డకాదు. భరత మాత గుండెలపై గులాబీల దండ'' పదిహేను సంవత్సరాల క్రితం కాలేజీలో గణతంత్ర దినోత్సవం రోజున నా ఆప్తమిత్రుడు వేణు నోటివెంట విన్న ఆ మాటలు ఈ రోజు మళ్లీ నా చెవుల్లో ప్రతిధ్వనించాయి.

ఇంటర్మీడియెట్ చదివే రోజుల్లో వేణు, నేను స్నేహానికి మారుపేరుగా ఉండే వాళ్లం. ద్వితీయ సంవత్సరం ఆఖరి పరీక్ష వ్రాసిన తరువాత మేం తీసుకున్న ఆ నిర్ణయం వెనుక మేం చూసిన సినిమాల ప్రభావం ఉంది. ఆ రోజు సరిగ్గా పదిహేను సంవత్సరాల తరువాత అదేనెల అదే తారీఖు అదే సమయానికి మేం మళ్లీ కలుసుకోవాలి. ఇదీ ఆ నిర్ణయం.

ఆ మరునాడే వాళ్ల నాన్న ట్రాన్స్‌ఫర్ కారణంగా వేణు వాళ్ళు ఢిల్లీ వెళ్లిపోయారు. ఆ తరువాత ఊళ్లో మాకున్న కొద్దిపాటి పొలాన్ని, ఇంటిని అమ్మేసి నేను, మా అమ్మ కూడా హైదరాబాద్ మా మామయ్య వాళ్ల దగ్గరికి వచ్చేసాం.

వేణు, నేను విడిపోయి ఈ రోజుకి సరిగ్గా పదిహేను సంవత్సరాలు. అందుకే నా ఈ ప్రయాణం. తను వస్తాడా? అప్పటి మా స్నేహాన్ని, మేం చేసుకున్న ఒప్పందాన్ని, ఈ రోజుని గుర్తుంచుకున్నాడా? లేక చైల్డిష్ నాన్సెన్స్‌గా తీసి పారేశాడా? నాకు చాలా ఉద్వేగంగా ఉంది.

బస్సు ఆగి మళ్లీ బయలుదేరింది. ఆలోచనల జవనాశ్వం తిరిగి గతంలోకి దౌడు తీసింది. వేణు అంటే మా జూనియర్ కాలేజీలో ఒక హీరో. ఆటల్లో, చదువులో...అన్నింట్లోనూ రెండో స్థానం కోసమే మా కాలేజీలో పోటీ ఉండేది. మొదటి స్థానం ఎప్పుడూ వేణుదే. అన్నింటికంటే ముఖ్యంగా అతని వ్యక్తిత్వం ఎక్కువమందిని ఆకర్షించేది. ఆ వయసులో సాధారణంగా ఉండే సరదాలు అతడ్ని టెంప్ట్ చేసేవికావు. తన తాతయ్య స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన ప్రభావం తన మీద చాలా ఉండేది. అప్పుడప్పుడు మా తెలుగు లెక్చరర్ క్లాసులో పాటల కార్యక్రమం పెట్టేవాడు. 'జెండా ఊంఛా రహే హమారా' అంటూ వేణు గళమెత్తేవాడు. ఒకదాని వెంట ఒకటిగా దేశభక్తి గీతాలు జాలువారుతుంటే వీచే గాలికి చప్పుడు చేసే కిటికీ రెక్కలు సైతం మౌనాన్ని ధరించి శ్రోతలయ్యేవి.

ఒకసారి స్వాతంత్ర్యదినంనాడు కాలేజీలో సభ జరుగుతోంది. సర్పంచ్‌తో సహా గ్రామ ప్రముఖులంతా వచ్చారు. జాతీయ గీతాలాపన పూర్తవగానే వేణు చరచరా కదిలి సర్పంచ్ వద్దకొచ్చాడు. ఆయన్ని ఛెళ్‌మని చెంపదెబ్బ కొట్టాడు. కాలేజీ అంతా చేష్టలుడిగి నిలబడింది. ప్రిన్సిపాల్ ముఖంలో నెత్తురు చుక్క లేదు. ఆ సర్పంచ్ అధికార పార్టీ ఎమ్మెల్యేకి దగ్గర బంధువు. ఆ ప్రాంతంలో మకుటంలేని మహారాజు. కానీ వేణు మాత్రం ఇదేమీ ఆలోచించినట్లులేదు. కళ్లల్లో నిప్పులు కురిపిస్తూ "ఒకవైపు జాతీయగీతం పాడుతుంటే లేచి నిలబడకుండా అలాగే కుర్చీలో కూర్చుంటావా?''

అతని అతి పెద్ద రియాక్షన్‌కి కారణం అందరికీ ఇప్పుడర్థమయింది. మేమా షాక్ నుండి తేరుకునే లోగానే సర్పంచ్ అనుచరులు వేణువైపు కదలడం, ఆయన కళ్లతోనే వాళ్లని వారించడం జరిగింది. ఆయన లౌక్యం తెలిసిన రాజకీయవేత్త. తను చేసింది తప్పనీ, ఇప్పుడు ప్రతీకారచర్యకు దిగితే అది ఇంకా పెద్దదిగా ప్రచారంలోకి వెళ్తుందని గ్రహించాడు. యువతరమంటే వేణులాగే ఉండాలనీ, వేణు వాళ్ల తాతయ్య గొప్ప దేశ... డనీ, ఆయన తనకు గురుతుల్యుడనీ, కను... అబ్బాయి దుడుకుతనాన్ని తను పట్టించుకో... లేదనీ ప్రసంగించి కాస్త ఆవేశం తగ్గించుక... మంచిదని హితవు చెప్తూ సెలవు తీసుకున్నా...

"ఏనుగులదిన్నెపాడు...దిగండి'' కండ... కేకతో ఆలోచనా స్రవంతికి అడ్డుకట్ట వేసి బ... దిగాను. ఊరు చేరడానికి రెండు కిలోమీటర్లు... వాలి. మెల్లగా నడక ప్రారంభించాను. ఊరొ... హైదరాబాద్ వెళ్లిన తరువాత మళ్లీ ఇదే రావ... హైదరాబాద్‌లోనే నా చదువు పూర్తి కావ... ఉద్యోగంలో చేరడం, మామయ్య కూతుర... పెళ్లి చేసుకుని సెటిల్ కావడం జరిగాయి.

నేను ఉద్యోగంలో చేరిన మొదటిరోజు ... ఆఫీసు గురించీ, వచ్చే లంచాల గురించీ, సీటుకొచ్చే వాటాల గురించీ నా సీనియర్ నా... చెప్పినప్పుడు ఒక్కసారిగా మెదడు అడుగుప... ల్నుంచి వేణు దూసుకొచ్చాడు.

ఆ మరునాడు తొలిసారిగా కొంత పాపా... నా జేబులో నింపుకున్నప్పుడు నా హృదం... స్పందన రేటు పెరిగినప్పుడు ఒక్కొక్కటీ గు... కొస్తూ తన మాటలు నా హృదయాన్ని ఛిద్ర... చేయసాగాయి. నాకు తెలియకుండానే నామీ... తన ముద్ర ఎంత బలంగా ఉందో అర్థం కాసా... గింది. క్రమంగా నా సంపాదన పెరుగుతోంది... దానితోపాటు అపరాధభావన పెరుగుతోంది... జ్ఞాపకాల్లోంచి తొంగి చూసే తన మాటలే నాకు... మనశ్శాంతిని కరువు చేసే శత్రువులయ్యాయి... వాటిని ఎదుర్కోవడానికి నా వాదన నేనూ నిర్మిం... చుకున్నాను.

అవును... ఇక్కడ నేను కొత్తగా చేస్తున్న తప్పు... ఏముంది? నేనొక్కడినీ మడి కట్టుకుని కూర్చుంటే... ఈ వ్యవస్థ మారుతుందా? కనీసం మా ఆఫీసైనా... మారుతుందా... మారదు! నా సీటు మాత్రం... మారుతుంది. నాబదులు మరొకడొస్తాడు. అసలు... దేశమే ఇలా వుంది. రాజకీయ నాయకుల, బ్యూరోక్రాట్ల అవినీతితో కుళ్లి కంపుగొడుతున్న ఈ దేశం కోసం ఎందుకు ఆలోచించాలి?

నా లోలోపల బ్రహ్మరాక్షసిలా విస్తరిస్తున్న అపరాధభావనను పోగొట్టుకోవడానికి, ఈరకమైన ఆత్మవంచనను ఎప్పుడైతే ఆశ్రయించానో అప్పటినుండి నా అంతరంగం మూగబోవడం మొదలయింది. డబ్బు సంపాదనే జీవిత పరమావధిగా మారిపోయింది.

డబ్బు...డబ్బు...డబ్బు...డబ్బు విశ్వరూపమెత్తి వేల చేతులతో నన్ను నియంత్రించడం ప్రారంభించింది. ఈ క్రమంలోనే నేనొక భయంకరమైన నెట్‌వర్క్‌లో ఇరుక్కున్నాను. ఒకచోట నుండి నాకందుతున్న సమాచారాన్ని అత్యంత

ష్యంగా అన్సారీ అనే వ్యక్తికి అందించసా
. ఆ సమాచారం దేశభద్రతకు సంబంధించి
రానన్న అనుమానాన్ని, వాళ్ళు నాకిస్తున్న
కట్ల వెనుక సమాధి చేసాను.

కానీ ఎంతగా మనసును సమాధానపరచు కున్నా అప్పుడప్పుడు స్మృతిపథంలో వేణు, అతని భావజాలం వచ్చిన ప్పుడు ఏదో సంఘర్షణ. నిజానికి ఈ రోజు తనను కలుసుకోవడానికి ఇలా రావడం వెనుక అసలు కారణం ఈ ఘర్షణే. విలువలనూ, ఆదర్శాలనూ వదిలేసి వాడూ జీవన సమరంలో



నాలాగే మారి ఉంటాడని నా ఉద్దేశ్యం. తనను కలుసుకుని ఈ విషయాన్ని రూఢి చేసుకుంటే 'నేనొక్కడినేకాదు, అందరూ ఇంతే' అని తృప్తి పడవచ్చునన్న ఒకరకమైన శాడిస్టిక్ కోరిక నన్ను ఈ రోజు కోసం ఎదురుచూసేలా చేసింది.

అదిగో మా సంకేత స్థలం వేణుగోపాలస్వామి ఆలయం వచ్చేసింది. అక్కడ ఆ కోనేటి మెట్లమీద ఆ వైపుకు తిరిగి... ఎవరు? వేణేనా? ఎంతో ఉద్వేగంగా ఉంది. బాల్యస్నేహం ఎంత బలంగా వుంటుంది? ఇంత మెటీరియలిస్టిక్‌గా మారిన నా హృదయం కూడా స్నేహానికి ఇంతగా స్పందిస్తుంటే నాకే ఆశ్చర్యంగా వుంది. నా అడుగుల శబ్దం విని ఇటు తిరిగాడు.

"హలో" అంటూ అతను చాచిన చేతినందుకుంటూ విస్మయానికి గురయ్యాను. అప్రయత్నంగా చేతిని వెనక్కు తీసుకున్నాను.

నా పరిస్థితి గమనించి చెప్పాడతను "మీకోసమే చూస్తున్నాను. ఈ రోజు తనను కలుసుకోవడానికి మీరొస్తారని వేణు చెప్పాడు"

"మరి వాడెందుకు రాలేదు? బాల్యమిత్రుడిని కూడా కలుసుకోను టైం లేనంత ఎత్తుకెదిగిపోయాడా?" నా గొంతులో ఉక్రోషం.

"అవును. ఇప్పుడతను మనందరికంటే చాలా ఎత్తున వున్నాడు. బాల్యమిత్రుడినే కాదు, ఎవరినీ కలుసుకోలేడు"

నా భుజాన్ని మెల్లగా నొక్కుతున్న ఆ చేతి స్పర్శలో ఓదార్పు. ఆ మాటల్లో శ్లేష. నాలో ఏదో సందేహం. అనుమానంగా తలెత్తిన నామీద అణు విస్ఫోటనంలా అతని స్వరం.

"అవును. మీరు ఊహిస్తోంది కరెక్టే. హి ఈజ్ నో మోర్. సారీ..."

హృదయాంతరాళంలో పేలుతున్న వేదనా శతఘ్నులు. కనుకొలకుల నుండి రాలుతున్న రక్తాశ్రు బిందువులు. మాటలు మరచిపోయాను. నేను వింటున్నది నిజమేనా? ఎందుకిలా జరుగుతోంది? అసలెలా జరిగింది?

అతను చెబుతున్నాడు.

"వేణు, నేను ఒకేరోజు సైన్యంలో చేరాం. తన క్రమశిక్షణ, అంకితభావం, వ్యక్తిత్వంతో మాకందరికీ ఇష్టుడయ్యాడు. ముఖ్యంగా నాకు ప్రాణస్నేహి తుడు. **6452** అడుగుల ఎత్తున సియాచిన్ మంచుకొండల్లోని ఒకప్పటి కైద్ పోస్ట్ దగ్గర శత్రువుల కదలికలు కనిపెట్టి ఒక్కడే **500** మీటర్ల ఎత్తున లంబ కోణంలో వున్న గోడను ఎగబాకి వెళ్లి వాళ్లను హతమార్చి వచ్చినందుకు తనకు ఈ సంవత్సరం శౌర్యచక్ర వస్తుందని అనుకుంటున్న సమయ ఘోరమైన అత్యంత హేయమైన విషయమొకటి మాకు తెలిసింది.

మా సైనిక రహస్యాలను మా పై అధికారే హైదరాబాద్‌లోని ఒక ఉ ద్వారా శత్రుదేశాలకు అందిస్తున్నాడని తెలిసి షాకయ్యాం. కొన్ని సాక్ష్య దొరికేవరకూ నిశ్శబ్దంగా ఉండమని, ఆ తరువాత విషయాన్ని బయటప మని మేమెంత చెప్పినా వినకుండా వేణు తొందరపడ్డాడు. ఎందుకిలా న్నావని ఆ అధికారిని ప్రశ్నించాడు. ప్రభుత్వానికి రిపోర్టు చేస్తానన్నాడు

కానీ ఆ అధికారి బెదరలేదు. పైగా వేణును కూడా తనతో కలవ ఆహ్వానించాడు. ఎవరికి కంప్లైంట్ చేసినా ఏమీ కాదని, ఇందులో త వాళ్లకు, ఆపైవాళ్లకు కూడా పాత్ర ఉందనీ చెప్పాడు. పైనుంచి క్రింది స్థా వరకు అవినీతిమయమైపోయిన ఈ దేశం మీద అంత భక్తి ఉండాల్సిన సరం లేదనీ, కోట్లు కూడబెట్టుకుని ఏ అభివృద్ధి చెందిన దేశానికో వెళ్లి సె వమని సూచించాడు. పట్టలేని ఆగ్రహంతో వేణు అడడిని షూట్ చేయ జరిగిందేమిటో తెలియని ఇతర జవానులు వేణుని షూట్ చేయడం...అ క్షణాల్లో జరిగిపోయింది.

దేశాన్ని కన్నతల్లిగా భావించిన వేణు శత్రుదేశపు కోవర్టుగా చిత్రీకరిం డ్డాడు. మీ స్నేహం గురించి, ఈ రోజు మీరు కలుసుకోవాలనుకోవ గురించి వేణు ద్వారా నాకు తెలుసు. అందుకే ఈ విషయాన్ని మీకు తెలి జేయడం నా బాధ్యతగా భావించి నేను వచ్చాను. ఇదిగోండి వేణు డై మీకిద్దామని తెచ్చాను"

ఒక స్థాణువులా మారి అతని మాటలు వింటున్న నేను అప్రయత్నం ఆ డైరీ అందుకున్నాను. మిత్రుడి మరణానికి కారణమైన దేశద్రోహంలో పాత్ర ఉన్నందుకు సిగ్గుతో కుంచించుకుపోయాను. వేణు చేతిలో హతమై ఆ అధికారికి సహాయం అందిస్తున్న హైదరాబాద్ ఉద్యోగిని నేనే.

హైదరాబాద్ బస్ ఎక్కి కూర్చుని డైరీ తెరిచాను. వేణుకి తొలి నుం తను చదివిన మంచి పుస్తకాల్లోని వాక్యాలను డైరీలో వ్రాసుకోవడం అ వాటు. ఆ డైరీ తొలి పేజీలోనే అలా వ్రాసిన వాక్యాలు నన్ను పలకరించా

"దేశం మొత్తం అవినీతిలో కూరుకుపోతోంది కాబట్టి మనమూ అందు మునగడం తప్ప మరో దారి లేదనుకోవడం పెద్ద తప్పు. నిన్ను కన్న త అనాకారి కావచ్చు. రోగగ్రస్తురాలు కావచ్చు. వయసు మీద పడి వు వచ్చు. అంతమాత్రాన తన మీద నీ ప్రేమ కరిగిపోతుందా? తనెవ్వరైనా ఒక మాట అంటే వాడి అంతు చూడాలనిపించదూ? తనకు మళ్లీ జవసత్వాల అందించాలని నీకనిపించదూ? దేశం మాత్రం కన్నతల్లిలాంటిది కాదూ?"

నాలో అగ్నిపర్వతాలు బద్దలవుతున్నాయి. పీక నొక్కేసిన నా మనస్సా వేల గొంతుకలతో నన్ను నిలదీస్తోంది. నా బాల్యమిత్రుడు నా ఎదురుగా ని బడి 'దేశం తల్లిలాంటిది కాదా?' అని సూటిగా ప్రశ్నిస్తున్నట్లనిపించింది నేనొక నిర్ణయానికొచ్చాను.

బస్ దిగుతూనే నా లాయర్ని కలిసాను. ప్రభుత్వానికి లొంగిపోయాను నేను వెల్లడించిన విషయాల సాయంతో శత్రుదేశాల ఏజెంట్ అన్సారీని పట్టు కున్నారు. దేశంలోని అనేక పెద్ద చేపలు చట్టం వలలో చిక్కాయి.

శిక్ష అనుభవిస్తుండగానే నా లాయర్ సాయంతో ఒక ట్రస్టుని ఏర్పాటు చేసాను. కోట్లాది రూపాయల నా అక్రమ సంపాదనంతా ఆ ట్రస్టుకిచ్చాను దాని ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో అనాథ శరణాలయాలు, పాఠశాలలు స్థాపించబడ్డాయి. ప్రతి చోటా విద్యార్థులకు వేణు జీవితమే ఒక పాఠంగా తన స్ఫూర్తి భావితరాలకు అందించబడుతోంది.

ఇప్పుడు దేశవ్యాప్తంగా ట్రస్టు నిర్వహించే ఏ సంస్థకెళ్లినా అక్కడ 'దేశం నీ కన్నతల్లిలాంటిది కాదూ?' అంటూ ప్రశ్నిస్తున్న వేణు డైరీలోని వాక్యాలే కనిపిస్తాయి నేటి తరానికి కర్తవ్యాన్ని బోధిస్తూ.

★

## కాలక్షేపం



అందాలతార ఇషా కొప్పీకర్ ఇప్పుడు కొత్తభాష మాట్లాడుతోంది. ఎప్పుడూ షూటింగ్స్ అంటే ఎలా చక్కగా పెంపుడుజంతువుల్ని పెంచుకుంటూ కాలక్షేపం చేస్తే ఎంత బావుంటుందో అనుకుంటోందిప్పుడు. 'అవును. నేనిప్పుడు ఎంతో హేపీగా ఉన్నాను. కాలక్షేపం బాగుంది నాకు. మా కుక్కపిల్ల వౌగ్లీతో నా స్నేహం ఇంకా బాగుంది. రోజూ దాంతో ఆడుకుంటూ కొత్త జీవితాన్ని అనుభవిస్తున్నాను. దాంతో మాట్లాడుతున్నాను కూడా' అంటోంది. అంటే ఇషాకిప్పుడు కొత్త భాష కూడా వచ్చున్నమాట!

